# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


సీఎం రాకతో బీఆర్ఎస్ నేతల అరెస్టు



04


తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | గురువారం | 21.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం


## మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో బీజేపీ హవా

- ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదల
- రెండు రాష్ట్రాల్లో ఎన్డీయే క్లీన్‌స్వీప్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చేశాయ్. ఫలితాల్లో రెండు రాష్ట్రాల్లో బీజేపీ హవా కొనసాగుతుందని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేశాయి. అయితే, రెండు రాష్ట్రాల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇండియా కూటమి తీవ్రంగా మిగతా 2లో..

## నేను ప్రజల కోసం పనిచేసే రాక్షసుడిని

- అందుకే ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా
- అబద్ధాలు, ప్రమాణాలతో సీఎం రేవంత్ అధికారంలోకి వచ్చాడు
- కాంగ్రెస్ వాళ్లే నీ పదవి ఊడగొడతారు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



2



# కేసీఆర్.. అసెంబ్లీకి వచ్చే దమ్ముందా?

## రుణమాఫీపై చర్చ చేద్దామా?



**నువ్వెంత అభివృద్ధి చేశావో.. నేనెంత చేశానో చర్చిద్దాం**

- వేములవాడ రాజన్ననూ మోసం చేసిన ఘనుడు కేసీఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- రంగనాయక్‌సాగర్ భూముల్లో హరీశ్‌రావు ఫామ్‌హౌస్
- అందరి లెక్కలు తీస్తున్నాం..
- అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2

# ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

## 25 మంది విద్యార్థులకు అస్వస్థత

- 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పరిస్థితి విషమం
- నారాయణపేట్ జిల్లా మాగనూరులో ఘటన
- ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశం

2



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

నారాయణపేట్ జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తుండగా విద్యార్థులు ఒక్కసారిగా వాంతులు చేసుకొని అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది, మిగతా 2లో..

## ఇవి గురుకులాలా.. నరక కూపాలా?

- పాఠశాలల్లో అసలు ఏం జరుగుతోంది
- పాఠాలు నేర్చుకోవడం కాదు.. ప్రాణాలు కాపాడుకుంటే చాలనే పరిస్థితికి వచ్చింది
- ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు



2

## నీ స్కాములన్నీ బయటపెడుతా..

## నువ్వు దళిత ద్రోహివి, నిన్ను వదిలే ప్రసక్తే లేదు

- దళితబంధు పేరుతో నీ కపట నాటకాలు ఆపు
- దళిత బంధు పేరుతో నీ అనుచరులు లక్షలు వసూలు చేశారు
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్



2



2

కొడంగల్ నుంచి రేవంత్ రెడ్డి

## పతనం

- రైతులకు మద్దతిస్తే అక్రమ కేసులు పెడతారా?
- పోలీస్, ఇంటెలిజెన్స్ వైఫల్యం కారణంగానే దాడి జరిగింది
- దీనిని డైవర్ట్ చేసేందుకు కేసులు పెట్టారు
- మాజీ ఎమ్మెల్యే పట్నం మహేందర్‌రెడ్డి

## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్

**ఫైనల్‌లో 1-0తో చైనాను ఓడించిన ఇండియా**

- మూడో క్వార్టర్‌లో దీపికా సెహ్రావత్ ఏకైక గోల్
- ఆసియా హాకీ టోర్నీలో మూడోసారి టైటిల్ గెలిచిన భారత మహిళా జట్టు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ప్రతిష్ఠాత్మకమైన ఆసియా మహిళల ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలిచింది. బుధవారం ఉత్కంఠ ప్రతిష్ఠాత్మకమైన ఆసియా మహిళల ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలిచింది. బుధవారం ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్‌లో ఆతిథ్య భారత జట్టు మిగతా 6లో..





## కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే..

- బీఆర్ఎస్ హయాంలో వేములవాడ, భద్రాచల అభివృద్ధి చేయలే..
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా.. హామీలను అమలు చేస్తున్నాం
- మంత్రి పొంగులేటి

2

ప్రజాభూమి



## కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మాజీ సీఎం కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే చెబుతారని.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేములవాడ, భద్రాచలం డెవలప్ కోసం హామీలు ఇచ్చి నెరవేర్చలేదు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. బుధవారం వేములవాడలో నిర్వహించిన ప్రజా పాలనప్రజా విజయోత్సవ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున 20 లక్షల ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు. ఏ పార్టీ, ఏ కులము, ఏ పార్టీకి ఓటు వేస్తావని అడగకుండానే అర్హులైన పేదలకు ఇండ్లు ఇస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇల్లు అని అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రూ.2 కోట్ల 59 లక్షల ఎకరాలను విదేశీ సంస్థకి తాకట్టు పెట్టిందని.. దానిని మళ్ళీ స్వదేశీ కంపెనీకి అప్పగించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో వేలాది ఎకరాలు పింక్ కలర్ చొక్కాలు ధరించిన వారికి ఇచ్చారని.. వాటిని మేం మళ్ళీ పేదలకు తిరిగి ఇస్తామని స్పష్టం చేశారు.

## ఇవి గురుకులాలా.. నరక కూపాలా?



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్, ఇతర ఘటనలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలా? లేక ప్రాణాలు తీసే విషవలయాలా? అని ఘాటుగా ప్రశ్నించారు. వాంకిడి గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై ఓ విద్యార్థిని 20 రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతోందన్నారు. నల్గొండ జిల్లాలో పాముకాటుకు గురైన విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. నారాయణ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 25 మంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అసలు ఏం జరుగుతోందని ప్రశ్నించారు. పాఠాలు నేర్చుకోవడం కాదు ప్రాణాలతో బయటపడితే చాలు అనే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందుకేనా విజయోత్సవాలు జరుపుతున్నదని నిలదీశారు. నిర్లక్ష్యపూరిత వైఖరికి ఇంకా ఎంత మంది విద్యార్థులు బలి కావాలని ప్రశ్నించారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులను హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సిద్దిపేటలో జనవరి 4, 5వ తేదీల్లో జరిగే తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుధాకర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్ పూర్ సబ్ స్టేషన్‌లో దౌల్తాబాద్, రాయపోల్ మండలాల సెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలలో కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పద్మనాభం, ఉపాధ్యక్షులుగా సత్తిరెడ్డి, రవీందర్, ప్రధాన కార్యదర్శిగా నజీర్, కోశాధికారిగా రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గణేష్, అంజద్, సహాయ కార్యదర్శులుగా పృధ్వి, సత్తయ్య, రాజు, కరుణాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రామగోని రవికుమార్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ యాదగిరి యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యాదగిరి గౌడ్, నాయకులు శ్రీమాన్, నర్సింహులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా?



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేం చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ సంగతి తేలుస్తాం' అంటూ ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా బుధవారం వేములవాడ గుడి చెరువులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తానన్నారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ.. కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా? అంతకు ముందు మూడు సార్లు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు.

**కేటీఆర్ ఊచలు లెక్కపడతారు...**

'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూ సేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్' అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నానని.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తానన్నారు. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**అసెంబ్లీకి రా.. సామి**


'నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమే. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి.. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి, కొండా సురేఖ, ప్రభుత్వవిప్, వేములాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులు విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారిలో కొంత మందికి ప్రాథమిక చికిత్స అందించి వారి ఇళ్లకు పంపించారు. 9 మంది విద్యార్థులను మెరుగైన చికిత్స కోసం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మరికొంత మందికి పాఠశాల వద్దే వైద్యుడి సమక్షంలో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరుపై పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.




**సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం..**

ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులెవరైనా సరే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని అన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంఘటనకు దారి తీసిన కారణాలపై వెంటనే విచారణ జరిపి, తనకు నివేదిక అందజేయాలని సీఎంవో అధికారులకు నిర్దేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరించారు. వెంటనే అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు. విద్యార్థులకు పౌష్ఠికాహారం అందించే విషయంలో రాజీ పడేది లేదని, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని సీఎం స్పష్టం చేశారు.

## కొడంగల్ నుంచి రేవంత్ రెడ్డి పతనం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పతనం కొడంగల్ నుంచి మొదలవుతుందని, పతనం నా ద్వారానే ప్రారంభమవుతుందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. లగచర్ల ఘటనకు సంబంధించిన కేసులో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బుధవారం ఆయనను కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. నరేందర్ రెడ్డిని ఐదు రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిగిన అనంతరం ఈ పిటిషన్‌పై విచారణను కోర్టు ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతిస్తే తమపై అక్రమ కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. పోలీస్, ఇంటెలిజెన్స్, ముఖ్యమంత్రి వైఫల్యం కారణంగానే ఈ దాడి జరిగిందన్నారు. దీనిని డైవర్ట్ చేసేందుకే తనపై కేసులు పెట్టారని ఆరోపించారు. ఈ కేసు కుట్రలో భాగమే అన్నారు. న్యాయస్థానాల మీద గౌరవం ఉందని, నిర్దోషిగా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు.






# మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో బీజేపీ హవా

**మహారాష్ట్ర (పీపుల్స్‌పల్స్)...**
- బీజేపీ 182,
- కాంగ్రెస్ 97,
- ఇతరులు 9

**మహారాష్ట్ర (ఏబీపీ) :**
- బీజేపీ 150-170
- కాంగ్రెస్ 110-130
- ఇతరులు 8-10

**ఝార్ఖండ్ (పీపుల్స్ పల్స్)**
- ఎన్డీయే-46-58
- జేఎంఎం కూటమి 24-37
- ఇతరులు 6-10

**చాణక్య (మహారాష్ట్ర)**
- ఎన్డీఏ 152-160
- ఇండియా 130-138

**చాణక్య(ఝార్ఖండ్)**
- ఎన్డీఏ 45-50
- జేఎంఎం 35-38

**ఏబీపీ(మహారాష్ట్ర)**
- ఎన్డీఏ 150-170
- ఎంవీఏ 110-130
- ఇతరులు 6-8



(మొదటిపేజీ తరువాయి)

శ్రమించింది. అయినప్పటికీ అంచనాలను తలకిందులు చేస్తూ సర్వే సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్‌లో ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపారని వెల్లడించాయి. ఇక, సర్వే సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ఇలా ఉన్నాయి. కాగా, మహారాష్ట్రలో మొత్తం 288 నియోజకవర్గాల్లో ఒకే విడతలో పోలింగ్ జరగ్గా. 81 అసెంబ్లీ స్థానాలున్న ఝార్ఖండ్‌లో రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. మహారాష్ట్రలో 288 స్థానాల్లో బీజేపీ 149 స్థానాలు, శివసేన షిండే వర్గం 81 సీట్లు, ఎన్సీపీ అజిత్ పవార్ 59 స్థానాల్లో పోటీ చేశాయి. ఇక మహా వికాస్ అఘాడీ నుంచి కాంగ్రెస్ 101 సీట్లు, శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం 95 సీట్లు, ఎన్సీపీ శరద్‌పవార్ 86 సీట్లలో తలపడుతున్నారు. ఝార్ఖండ్‌లో ఇండియా కూటమిలోని కాంగ్రెస్ 30 సీట్లలో, జేఎంఎం 42, ఆర్జేడీ 6, సీపీఐఎంఎల్ 3 చోట్ల పోటీ చేస్తున్నాయి. ఎన్డీఏ కూటమి 81 సీట్లలో తలపడుతోంది. ఈ నెల 23న ఫలితాలు విడుదల కానున్నాయి.

## నేను ప్రజల కోసం పనిచేసే రాక్షసుడిని

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సీఎం రేవంత్‌రెడ్డి నన్ను రాక్షసుడు అంటున్నారని.. తాను ప్రజల కోసం పని చేసే రాక్షసుడినేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం వ్యాఖ్యలపై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. తాను ప్రజల మద్దతు, ఆశీర్వాదంతో ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. వరంగల్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. 'కేసీఆర్ మర్రిచెట్టు.. నువ్వు గంజాయి మొక్క. బీఆర్ఎస్ చెట్టును ఎలా మొలవవన్నవో మేము చూస్తాం. నిన్న రేవంత్ రెడ్డి ప్రజలకు ఏదో చేస్తాడని ఆశ ఉండే. అబద్ధాలు, ప్రమాణాలు చేసి రేవంత్ అధికారంలోకి వచ్చాడు. తెలంగాణ కోసం నువ్వేం చేశావ్.. రాష్ట్రం కోసం టీడీపీలో ఉన్న అందరం రాజీనామా చేస్తే రిజైన్ చేయకుండా కాంగ్రెస్‌కు వెళ్లావ్.. ఉద్యమ ద్రోహి.. నువ్వు అమలు చేసేవన్ని కేసీఆర్ పథకాలే. ప్రజలు కాదు కోటీశ్వరులు అయ్యేది నీ బంధువులే. నిన్న మీ మీటింగ్‌కు మంత్రులు ఎందుకు రాలేదు.? రాహుల్ గాంధీ, సోనియా గాంధీ నీకు అపాయింట్‌మెంట్ ఇస్తున్నారా? కాంగ్రెస్ వాళ్లే నీ పదవి ఊడగొడతారు. కాళోజీ కళాక్షేత్రం మేము నిర్మిస్తే.. మీరు ఓపెన్ చేశారు. బాబ్లీ ప్రాజెక్టు ఉద్యమంతో మేం తన్నులు తింటే.. నువ్వు తప్పించుకున్నావ్' అని ఎర్రబెల్లి అన్నారు.



## నీ స్కాములన్నీ బయటపెడుతా..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో బల్మూరి వెంకట్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పేరుతో నీ కపట నాటకాలు ఆపని.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దళిత బంధు పేరుతో నీ అనుచరులు లక్షల రూపాయలు వసూల్ చేశారని ఆరోపించారు. నువ్వు దళిత ద్రోహివని.. త్వరలోనే నీ స్కాములు నీ ఆరాచకాలు అన్నీ బయటపెడుతా.. నిన్ను వదిలేది లేదని కౌశిక్ రెడ్డిని హెచ్చరించారు. నీ పార్టీ మీటింగ్‌కి వచ్చి ఇద్దరు మహిళలు చనిపోతే పది లక్షల రూపాయలు ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల నీకున్న చిత్తశుద్ధి ఏంటో తెలుస్తోంది కౌశిక్ రెడ్డి.. అనవసరంగా ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపడం ఇకనైనా మానుకో అని వార్నింగ్ ఇచ్చారు. దళితులకు అండగా నిలిచి వారికి చేయూతనిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హుజురాబాద్‌లో దళితులకు మంజూరు అయిన దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి పెద్ద ఎత్తున ఆందోళకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కౌశిక్ రెడ్డికి బల్మూరి వెంకట్ కౌంటర్ ఇచ్చారు.



ప్రజాభూమి



వేములవాడలో ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల కార్యక్రమం

# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- తెలంగాణ ఉద్యమం టైంలో కరీంనగర్ జిల్లా నే నెంబర్ వన్..
- దేశాన్ని పరిపాలించే నాయకులను తయారు చేసింది..సీఎం రేవంత్ రెడ్డి
- రాజన్న ఆలయ అభివృద్ధికి నిధుల వరద....
- వేములవాడలో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి స్వీకారం....
- నిత్య అన్నదాన సత్రానికి 35 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ...
- తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెడ్తున్నాం ...
- శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...
- 166 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణం 4696 నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు...

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ:**

రాజన్న దర్శనానికి ముందు రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ధర్మగుండం వద్ద 76 కోట్లతో చేపట్టే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేసి పూజ నిర్వహించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం స్థల పురాణాన్ని పురోహితులు వివరించారు. అనంతరం దేవాలయ అభివృద్ధి పనుల వివరాలను అధికారులు వివరించారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు ఆలయంలో ధ్వజస్తంభం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడె మొక్కులు చెల్లించుకున్నారు ఆలయం లోని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి , రాజరాజేశ్వరి అమ్మవారు వద్ద అర్చన, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అభిషేకం వంటి ప్రత్యేక పూజలను ముఖ్యమంత్రి నిర్వహించారు పూజల అనంతరం ముఖ్యమంత్రి, మంత్రి వర్యులకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు

**వేములవాడ పట్టణంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి....**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు వేములవాడ ఆలయ అభివృద్ధి, పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం, సిరిసిల్ల నేత కార్మికుల చిరకాల కోరిక నూలు డిపో ప్రారంభోత్సవం, మేడిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి పూజ , రుద్రంగిలో ఏ.టి.సి సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ముఖ్యమంత్రి , మంత్రి వర్యులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు వేములవాడ పట్టణం కేంద్రంగా 50 కోట్లతో ఏర్పాటు చేసిన నూలు డిపోను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు

**రాజన్న ఆలయ అభివృద్ధికి నిధుల వరద....**

ఇప్పటికే రూ.127 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర అన్నదాన సత్రానికి 35.25 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన గౌ రేవంత్ రెడ్డి సర్కారు బీసీ సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి చొరవతో, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో నిధులు మంజూరువేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు, శీఘ్ర దర్శనం కలిగేలా ఆలయ విస్తరణ చేపడుతున్న విషయం విదితమే.. ఇప్పటికె రాజన్న ఆలయానికి పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర అన్నదాన సత్రానికి 35.25 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది...ఆగష్టులో స్వామి వారి దర్శనానికి వచ్చినపుడు హామీ ఇచ్చి, కేవలం మూడు నెలలు గడిచేలోగా ప్రభుత్వం నుండి నిధుల విడుదల అయ్యేలా చేసిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా, మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది



**వేములవాడలో అభివృద్ధి పనులకు సీఎం స్వీకారం....**

రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి తొలిసారి పర్యటిస్తున్నారు. దాదాపు 500 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టారు. తొలుత హెలికాప్టర్‌లో వేములవాడకు చేరుకున్న సీఎం రేవంత్ , వేములవాడ లో రాజన్నను దర్శించుకు న్నారు. అనంతరం ఆలయాభివృద్ధి పనులు, రాజన్నసిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని వర్చువ ల్‌గా ప్రారంభించారు. రూ. 235 కోట్లతో 4 వేల 696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితు లకు నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల పనులకు భూమిపూజ చేశారు. రూ. 35 కోట్లతో చేపట్టే అన్నదాన సత్రం, రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ భవనం, వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు.

**బీసి , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు....**

చిరకాల కాంక్ష నిత్య అన్నదాన సత్రానికి 35 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రికు ప్రత్యేక ధన్యవాదాలు గతంలో వాగ్దానాలకు పరిమితమైన వేములవాడ దేవస్థానం నేడు అభివృద్ధి బాటలు గతంలో ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం జరగాలని అనేక పోరాటాలు చేశాం సిరిసిల్ల నేతన్న కార్మికులకు ఉపయోగపడే ప్రారంభించాం రాబోయే రోజుల్లో నేతన్న కార్మికుల ఉపాధి కోసం బృహత్తర ప్రణాళిక రూపొందిస్తాం పెండింగ్ ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను ప్రాధాన్యతతో పూర్తి చేస్తాం రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు మనందరి కష్టం ఫలితంగా ఇందిరమ్మ రాజ్యం మన రాష్ట్రంలో ఏర్పడింది ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలతో పాటు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాం గతంలో అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తే, ఈనాడు గుళ్ళు, బళ్ళు, వ్యవసాయం, మహిళలు, నిరుద్యోగ యువకులు, విద్యార్థులకు మేలు చేస్తున్నాం ఎన్నికలలో చెప్పకపోయినా పేదవాడు కష్టం తెలిసిన ప్రభుత్వం 40 శాతం మేర డైట్ చార్జీలు పెంచాం రాబోయే 4 సంవత్సరాలలో లక్ష కోట్లతో పేదలకు 20 లక్షల ఇండ్లు నిర్మిస్తాం అర్హులైన పేదలందరికీ ,రాజకీయాలు, కులాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు మిడ్ మానేరు నిర్వాసితులకు 236 కోట్లతో 4696 ఇండ్ల మంజూరు ధరణి రికార్డుల నిర్వహణను విదేశీ సంస్థ నుంచి ఎన్.ఐ.సి కు అప్పగించాం త్వరలో దేశానికే ఆదర్శంగా నూతన రెవెన్యూ చట్టం తీసుకువస్తాం

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వ్యాఖ్యలు....**

వేములవాడ ఆలయ అభివృద్ధి పై పీసీసీ చీఫ్ గా మాట ఇచ్చి, 10 నెలల సమయంలో కార్యాచరణ రూపొందించి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ గత ప్రభుత్వం ఏగవేసిన బకాయిలు చెల్లిస్తూనే 30 సంవత్సరాల చిరకాల కోరిక నూలు డిపో ఏర్పాటు నేతన్న చేయూత, నేతన్న బీమా, పావలా వడ్డీ పథకాలను చేనేత కార్మికులకు అమలు చేస్తున్నాం 365 రోజులు చేనేత కార్మికులకు పని కల్పించే సంకల్పం ప్రభుత్వం తీసుకుంది ముఖ్యమంత్రి చోరువతో ఐ.ఐ.హెచ్.టీ మంజూరు రాజన్న దయవల్ల దేశంలోనే అత్యధికంగా వరి పంట దిగుబడి చేస్తున్న రాష్ట్రం తెలంగాణ కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి 18 వేల కోట్ల రుణ మాఫీ పూర్తి చేశాం, మిగిలిన రుణమాఫీ సోమ్ము త్వరలో విడుదల ప్రభుత్వం అందించిన బోనస్ ప్రకటనతో 60 శాతం మేర పెరిగిన సన్న రకం ధాన్యం ఉత్పత్తి

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు....**

గత దశాబ్ద కాలంలో నిర్లక్ష్యానికి గురైన వేములవాడ పట్టణాన్ని 10 నెలల్లో పూర్తి చేస్తున్న ప్రభుత్వ విప్ ఆలయ విస్తరణకు 200 కోట్లు ఏక మొత్తంలో మంజూరు మహిళలకు ఉచిత రవాణా, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా దేశంలో రికార్డ్ స్థాయిలో తెలంగాణ లో వరి ధాన్యం ఉత్పత్తి, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ గల్ఫ్ కార్మికుల మరణిస్తే 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు....**

పేదల కోరికలు తీర్చే రాజన్న ఆలయ విస్తరణ పనులకు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు గత ప్రభుత్వ హయాంలో ఆనాటి ముఖ్యమంత్రి వేములవాడలో ఇచ్చిన మాటని విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడితే ఆలయ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని చెప్పిన మాటని నేడు నెరవేరుస్తున్న సీఎం రేవంత్ శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజి 2 ఫేస్ 1 లో మర్రిపెల్లి చెరువు, లచ్చంపేట తండా, రుద్రంగి, కలిగోట, సురంగి ప్రాజెక్టులకు అండగా ఉంటామని ఇచ్చిన మాట, కాళేశ్వరం ప్యాకేజీ 9 లో పేరుకుపోయిన పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు 1000 కోట్ల పైగా నిధులను వేములవాడ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసింది వేములవాడ అభివృద్ధి కోసం ప్రతి శాఖల మంత్రి వర్యులు సంపూర్ణ సహకారం అందించారు

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు....**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో తనకు 35 ఏళ్ల అనుభవం ఉందని, మరిపల్లి లో అమ్మమ్మ, కలిగోటలో నానమ్మ ఊరని తెలిపారు గతంలో మాటల ప్రభుత్వం, నేడు చేతల ప్రభుత్వం దక్షిణ కాశీ రాజన్న ఆశీర్వాదంతో కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించింది 10 నెలల కాలంలోనే 50 వేల ఉద్యోగాలు అందించాం హైదరాబాద్ సుందరీకరణకు ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టింది ఆదిలాబాద్ నుంచి ములుగు వరకు రాష్ట్రం నలుమూలల అభివృద్ధి

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యలు...**

60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెడ్తున్నాం 166 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణం 4696 నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు





**రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు....**

మనందరి కష్టం ఫలితంగా ఇందిరమ్మ రాజ్యం మన రాష్ట్రంలో ఏర్పడింది ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలతో పాటు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాం గతంలో అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేస్తే, ఈనాడు గుళ్ళు, బళ్ళు, వ్యవసాయం, మహిళలు, నిరుద్యోగ యువకులు, విద్యార్థులకు మేలు చేస్తున్నాం ఎన్నికలలో చెప్పకపోయినా పేదవాడు కష్టం తెలిసిన ప్రభుత్వం 40 శాతం మేర డైట్ చార్జీలు పెంచాం రాబోయే 4 సంవత్సరాలలో లక్ష కోట్లతో పేదలకు 20 లక్షల ఇండ్లు నిర్మిస్తాం అర్హులైన పేదలందరికీ ,రాజకీయాలు, కులాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు మిడ్ మానేరు నిర్వాసితులకు 236 కోట్లతో 4696 ఇండ్ల మంజూరు ధరణి రికార్డుల నిర్వహణను విదేశీ సంస్థ నుంచి ఎన్.ఐ.సి కు అప్పగించాం

**ఐటీ & పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు...**

పీసీసీ అధ్యక్షుడిగా ఇచ్చిన మాటను నేడు సీఎంగా సీఎం రేవంత్ నెరవేర్చారు నిరంతరం ప్రజలలో తిరిగే శ్రమ జీవి ప్రభుత్వ విప్ వేములవాడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారు పెండింగ్ ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నాం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు డిపో ఏర్పాటు చేశాం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతి ఎకరా సాగు అయ్యే దిశగా చర్యలు

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగా సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...**

ఆనాడు తలపెట్టిన పాదయాత్ర సందర్భంగా వేములవాడ ప్రజలకు మాటిచ్చాను,కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడతానని, అందుకే ఈరోజు మాట నిలబెట్టుకుంది, కాంగ్రెస్ ప్రభుత్వం, అన్నారు.ఆనాడు కెసిఆర్ అమరవీరుల కుటుంబాలను, మహిళను, నిరుద్యోగులనే కాకుండా వేములవాడ రాజన్నను కూడా మోసం చేశాడు,అన్నారు. పది సంవత్స రాలు పరిపాలించిన కేసీఆర్ వేములవాడలో ఏమి అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ జిల్లా నే నెంబర్ వన్, కరీంనగర్ జిల్లా ప్రజలు దేశాన్ని పరిపాలించే నాయకులను తయారు చేసింది, అన్నారు. మీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు ఏరోజు నా దగ్గరికి స్వార్థం కోసం రాలేదు, అని అన్నారు. రాజన్న జిల్లా అభివృద్ధి కోసం నిధులు అడిగాడు జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరాడు. అని తెలిపారు.అంతేగాని ఏ మంత్రి పదవి అడగలేదని ఆది శ్రీనివాసును కొనియాడారు.గల్ఫ్ లో మరణించిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లిస్తుందని, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,తెలియజేశారు.







# ధాన్యాన్ని విక్రయించిన రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ..

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..
- కొనుగోలు సెంటర్లలోనే వడ్లకు మద్దతు ధర..
- చిగురుమామిడి కొనుగోలు సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహన్..
- సన్నవరి పంటకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచన...



**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

రైతులు కష్టించి పండించిన వరి ధాన్యంను ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ 2320రూపాయల మద్దతు ధరను పొందాలని,ధాన్యం విక్రయించిన రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమా చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహన్ తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహన్,కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి వరి ధాన్యం సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సెంటర్ వద్ద ఉన్న వరి ధాన్యాన్ని మ్యాచర్ బాక్స్ ద్వారా తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించి సన్న వడ్లను గురించి అడిగి తెలుసుకున్నారు.రైతులు పెద్ద మొత్తంలో సన్న వడ్లు పండిస్తేనే ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యంను ప్రభుత్వం అందిస్తుందని రైతులు సహాకరించాలని పేర్కోన్నారు.రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని దాళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో ఏలాంటి మోసాలకు తావులేదని వారు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు 5వందల బోనస్ సైతం ఇస్తుందని రైతులు ఎక్కువ మొత్తంలో సన్న వడ్లను పండించాలని సూచించారు. సెంటర్ వద్ద రైతులకు హెల్ప్ నెంబర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని అదేశించారు.సెంటర్ నుండి 7వేల 241క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కోనుగోలు చేసి రైతులకు మంచి సేవలు అందించి రైతుల మెప్పు పొందినందుకుగాను ఐకేపీ సంఘాల సభ్యులైన పెనుకుల మంజుల,కోనేటి స్వప్న, బట్టు మాధవిలను శాలువ కప్పి అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగారావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా శాఖర అధికారి రామానుజాచారి, తహాశీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడివో బాసం మధుసుధన్,శ్రీకాంత్, డి పి ఎమ్ ప్రవీణ్, డిటిసీఎస్ ఖాజా, ఎస్ ఎమ్ రాజేష్, ఏపీఎమ్ మట్టెల సంపత్, సీసీలు దెంచనోజు సత్యనారాయణ,వెంకటమల్లు,రైతులు,హామాలి కార్మికులు,మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.



# పేక మేడలు.. గాల్లో ప్రాణాలు

**ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్:**

నగరంలో అక్రమ నిర్మాణాలకు అడ్డే లేకుండా పోయింది. కొందరు అధికారుల అవినీతే అక్రమ నిర్మాణాలకు పునాదిగా మారింది. నిర్మాణదారులు కొందరు వారానికో స్లాబు నిర్మిస్తుంటే.. మరికొందరు ఇష్టానుసారం సెల్లారు గుంతలు తవ్వి పక్కనున్న భవనాలను ప్రమాదంలోకి నెడుతున్నారు. ఈ తొందరపాటు చర్యలకు.. గచ్చిబౌలి సిద్ధిఖీనగర్‌లో మంగళవారం జరిగిన దుర్ఘటన నిదర్శనం.గతంలోనూ ఇలాంటి ప్రమాదాలు జరిగాయి. పక్కనే ఉన్న నానక్‌రామ్‌గూడలో డిసెంబరు, 2016లో నిర్మాణంలోని ఆరంతస్తుల భవనం పేకమేడలా కూలి 11 మంది కూలీలు చనిపోయారు. జీహెచ్‌ఎంసీ ప్రణాళిక విభాగం అధికారులు యజమాని వద్ద లంచం తీసుకుని, పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని ఆదేశించడంతో.. యజమాని వాయువేగంతో నిర్మాణ పనులను పూర్తి చేస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది.

**ఇటీవలి ప్రమాదాలు..:** ఆగస్టు 2023లో.. బహదూర్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మాణంలోని నాలుగంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. యజమాని రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని నాలుగంతస్తులు నిర్మిస్తుండగా.. పనులన్నీ పూర్తయ్యాక.. సంపు కోసం ఇంటి లోపల తవ్వకం పనులు చేపట్టగా.. భవనం పక్కకు ఒరిగింది. దీనిని కూల్చి వేయించారు.

జులై, 2023లో.. చింతల్ జనవరి 7, 2023న..: కూకట్‌పల్లి భాజపా కార్యాలయం రోడ్డులో హాస్టల్ కోసం నిర్మాణ పనులు చేపట్టిన యజమాని.. వెంటవెంటనే పిల్లర్లు, స్లాబులను నిర్మించి ప్రమాదానికి కారణమయ్యారు. వేగంగా నిర్మాణ పనులు చేపట్టడంతో.. నాలుగో అంతస్తు స్లాబు వేస్తుండగా నిర్మాణం కుప్పకూలింది. ఇద్దరు కార్మికులు చనిపోయారు. శ్రీనివాసనగర్‌లో హైడ్రాలిక్ జాకీలను ఉపయోగించి మూడంతస్తుల భవనాన్ని పైకి లేపే ప్రయత్నం విఫలమైంది. అది పాతికేళ్లనాటి నిర్మాణం. రోడ్డుకన్నా కిందకు ఉండటంతో వర్షపునీరు ఇంట్లోకి చేరేది. జాకీలతో పునాదిని మూడు అడుగులు పైకి లేపాలని యజమాని ప్రయత్నం చేయగా.. ఉపాయం బెడిసికొట్టింది. భవనం 10డిగ్రీల మేర పక్కకు ఒరిగి పరిస్థితి ప్రమాదకరంగా మారింది. పోలీసులు వెంటనే జేసీబీలను తెప్పించి భవనాన్ని పూర్తిగా కూల్చారు.

# మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**ప్రజాభూమి ప్రతినిధి హైదరాబాద్:**

మాదాపూర్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. నవీన్‌రెడ్డి తాను పనిచేస్తున్న భవనం 8వ అంతస్తు నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సిఉంది.






# సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాభూమి న్యూస్ ప్రతినిధి ముస్తాబాద్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ప్రజాపాలన విజయోత్సవంలో సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి ప్రజ్వల చేసి ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభం అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను తన చైర్ లో కూర్చోబెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూా,పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి డీజీపీ జితేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రూ.679 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా రూ.679 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.రూ. 236 కోట్లతో మానేరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం, రూ. 166 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్లాస్టర్ బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ 50 కోట్లతో వేములవాడలో నోరు డిపో నిర్మాణం,రూ కోటి 45 లక్షలతో గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



# ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

కరీంనగర్ పట్టణంలోని శర్మ నగర్ లో మహాత్మ జ్యోతిబాపులే గురుకుల బాలికల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట వేణుగోపాల్ హాజరై గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రఘునాదన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం గ్రంథాలయ వారసత్వ సంపదలు అని విద్యార్థుల తమ విజ్ఞాన సముపార్జనలో భాగంగా గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానవంతులై దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# గుండ్లపల్లి లో ఎస్ బీ ఐ ఏటీఎం ఎనీటైం బంద్

**ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు**

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

గన్నేరువరం మండల పరిధిలోని గుండ్లపల్లి స్టేజి వద్ద గల గునుకుల కొండాపూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏటీఎం గత రెండు నెలలుగా పనిచేయక పోవడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మతులు చేయించాలని గునుకుల కొండాపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు న్యాలపట్ల శంకర్ అన్నారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం తో మరమ్మతులలకు నోచుకోవడం లేదని, ఎస్ బీ ఐ బ్యాంక్ పరిధిలోని పలు గ్రామాల ఖాతాదారులు ఆగ్రహం చెందుతున్నారని తెలిపారు . బ్యాంక్ అధికారులు తక్షణమే స్పందించి ఏటీఎం ను మరమ్మతులు చేయించి సేవలను అందుబాటులోకి తీసుకురావాలని శంకర్ కోరారు.




# ప్రజలు ఇబ్బందులు పడుతుంటే విజయోత్సవ సభలా?

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం:**

తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రజా విజయోత్సవ సభ జరుపడం విడ్డురంగా ఉందని బీజేపీ నాయకులు పుల్లెల రాము విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని 365 రోజులు గడిచిన ఏ ఒక్క గ్యారెంటీ ని నెరవేర్చకుండా ప్రజా విజయోత్సవ సభతో ప్రజాధనం వృధా చేస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేసారు. నిజంగా కాంగ్రెస్ గవర్నమెంట్ చేయాల్సింది విజయోత్సవ సభ కాదని ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు క్షమాపణ సభ నిర్వహించాలని ఎద్దేవా చేశారు . చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీలు నెరవేర్చాలని లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు ఒకటే అని ప్రజల పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమే అని పుల్లెల రాము అన్నారు.





# సీఎం రాకతో బీఆర్ఎస్ నేతల అరెస్టు

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి, ఆర్బన్ మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, మాజీ సర్పంచులు ఆనుపురం, కోడుముంజ, చంద్రగిరి, వెంకటరమణారావు, రంగు రాములు, రాసూరి రాజేష్, బీజేపీ నాయకులు చంద్రగిరి ప్రశాంత్, జక్కుల మధులను అరెస్టు చేసి బోయినపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు.



# బస్సులు లేవని ప్రయాణికుల ఆందోళన

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ:**

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద మహిళ ప్రయాణికులు ఆందోళన చేశారు. రాజన్న దర్శనానికి వచ్చి తిరుగు ప్రయాణం వరంగల్ వెళ్తున్న క్రమంలో బస్టాండ్లో వరంగల్ బస్ రాకపోవడంతో ప్రయాణికులు ధర్నా చేపట్టారు. ఎంతసేపటికి బస్సు రాకపోవడంతో విసుగు చెంది ఆర్టీసీ సిబ్బందిని వివరణ కోరగా అసభ్యంగా మాట్లాడారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# రాజన్న దర్శనంలో సీఎం.. గేటు బయట వేచి ఉన్న భక్తులు

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకునేందుకు ఆలయంలోకి బయలుదేరారు. ఈ సందర్భంగా సీఎం భద్రతా దృష్ట్యా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగానే ఆలయ ప్రధాన ద్వారం మూసివేయడంతో భక్తులు గేటు బయటే వేచి ఉన్నారు. భక్తులు లోపలికి వెళ్లకుండా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. సీఎం దర్శనానంతరం భక్తులకు దర్శనానికి పంపనున్నట్లు సమాచారం.



# అన్ని వసతులతో ఏర్పాటు చేసిన గ్రంథాలయ భవనం

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని తహసీల్దార్ కార్యాలయంలోని భవనంలో అన్ని వసతులతో గత మూడు నెలల క్రితం ప్రారంభించారు కానీ వచ్చే వారు కరువయ్యారని గ్రంథాలయాధికారి ఎం మహేష్ పేర్కొన్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగాలకు, పోటీపరిక్షలకు సిద్ధమయ్యేవారికి అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి వీటితోపాటు రోజు వారి దినపత్రికలు,భారత రాజ్యాంగం,కరెంటు అఫ్ఫైర్స్,తెలంగాణ హిస్టరీ,వ్యక్తిత్వ వికాసం,భారత దేశ చరిత్ర,మహాభారతం, రామాయణం,భాగవతం,ఖురాన్, బైబిల్,మొదలైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.కావున మండల కేంద్రంలోని ప్రజలు,విద్యార్థులు,యువకులు,రిటైర్డు ఉద్యోగులు ఈ గ్రంథాలయ సేవల్ని వినియోగించుకోవాలని అన్నారు.

# తప్పుడు ప్రచారం నమ్మొద్దు..

## చనిపోయిన వ్యక్తిపై కేసు అనేది అవాస్తవం
## తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు
## జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ :**
సోషల్ మీడియా, మీడియాలో వస్తున్నట్లు నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చనిపోయిన వ్యక్తిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న చనిపోయిన వ్యక్తి పై ఎఫ్ఐఆర్ నమోదు అనే అంశాన్ని ఖండించారు. భూ వివాదం విషయంలో 23 సెప్టెంబర్ ఫిర్యాదు దారుడు ఇమ్మడి శ్రీనివాస్ ఫిర్యాదు ఇవ్వడంతో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. ఏదైనా ఫిర్యాదు వస్తే చట్ట ప్రకారం మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత ఆ కేసుకు సంబందించి పూర్తి విచారణ చేసి కేసులో ఉన్న వారిని పేర్లను ఉంచి, సంబంధం లేని వారి పేర్లు తొలగిస్తామన్నారు. ఈ కేసులో కూడా ఆ కేసుకు సంబందించి ఫిర్యాదులో ఉన్న వ్యక్తి పాత్లోత్ విఠల్ కేసు కాక ముందే మరణించాడని తమ విచారణలో తెలగానే ఈ కేసు నుండి ఆ వ్యక్తి పేరును కేసు నుండి తొలగించినట్లు తెలిపారు. ఈ నెల 8న ఇదే కేసుకు సంబంధించి మళ్ళీ భూ వివాదం జరగగా మళ్ళీ నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు. ఈ విషయంలో మళ్ళీ కేసు నమోదు కావడంతో ఒక వర్గం వారు పోలీస్ వారిని అబాసుపాలు చేసేలా మీడియా, సోషల్ మీడియాలో చనిపోయిన వ్యక్తి పై ఎఫ్ఐఆర్ నమోదు అని తప్పుడు ప్రచారం చేస్తూ వార్తలు రావడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంలో పోలీసుల తప్పు లేదని ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదులో చనిపోయిన వ్యక్తి పేరు ఉన్నదని, విచారణలో అతడు చనిపోయాడని తెలవగానే ఆ వ్యక్తి పేరును కేసు నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబందించి ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసే వారి పై పూర్తి విచారణ చేపట్టి అందుకు కారణం అయిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు.





### కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠ
# మహోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్:**
మెదక్ జిల్లా కేంద్రం ద్వారకానగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అభయాంజనేయ స్వామి సహిత శివ పంచాయతన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి అర్చకులు ఆవాహిత దేవతా పూజ, మూల మంత్ర హవనములు, మహాస్నపనం, పుష్పార్చన, ధాన్య, ఫల, పుష్ప, శయ్యాధివాసాలు, ప్రదోషకాల తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి పాల్గొని విగ్రహాలకు పూజలు నిర్వహించారు. నేడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.

# తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలి
## తహశీల్దార్ అబ్దుల్ మన్నన్

**ప్రజాభూమి ప్రతినిధి, చిన్నశంకరంపేట :**
చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి తాండ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వేను బుధవారం తహశీల్దార్ అబ్దుల్ మన్నన్ పరిశీలించారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వేలో ఇంటి యజమానుల పేర్లు సరిచూసి నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కుటుంబ గణన సమగ్ర సర్వేలో పేర్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని తెలుసుకున్న తర్వాతనే నమోదు చేసుకోవాలని సూచించారు.





# తపస్ జిల్లా అకాడమిక్ సెల్ ఎన్నిక ఏకగ్రీవం

**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్ :**
తపస్ అకాడమిక్ సెల్ మెదక్ జిల్లా కన్వీనర్‌గా పంతంగి శ్రీనివాస్, జిల్లా కో కన్వీనర్‌గా పోచయ్య ఎన్నికైనట్లు మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# సింధు వరిరకంపై రైతు క్షేత్ర ప్రదర్శన

## అధిక దిగుబడి నిచ్చే వరి వంగడాలపై నూజివీడుసీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**ప్రజాభూమి ప్రతినిధి,మహబూబ్‌నగర్ :**
వరి సాగు రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంచుకొని అధిక దిగుబడులు పొందవచ్చు అని నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధి నరసింహులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 2 ఆధ్వర్యంలో రైతు మల్లప్ప పొలంలో సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి తెల్ల హంస వరిరకం ( సింధు NP9156) పంట ను క్షేత్ర ప్రదర్శన స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసే లావు రకం సన్న రకం వరి వంగడాల తో పాటు నూజివీడు సీడ్స్ వారు అందించే హైబ్రిడ్ వరి రకాల పై అవగాహన కల్పించారు. బుధవారం కొత్తగా రిలీజ్ చేసిన సన్నరకం వరి (NP8912) విత్తనాల గురించి తెలియజేశారు. రైతులు అధిక దిగుబడి రకాల లో పై అడిగిన సందేహాలకు సమాధానాన్ని అందించారు. కార్యక్రమంలో టీఎస్ఎమ్ జె. నరసింహులు రైతు మాజీ ఎంపీటీసీ కొండప్ప, దేవేందర్ శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి బసప్ప, దామరగిద్ద, లింగారెడ్డిపల్లి కందెన్ పల్లి. గ్రామాల రైతులు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాభూమి ప్రతినిధి, దౌల్తాబాద్:**
సిద్దిపేటలో జనవరి 4, 5వ తేదీల్లో జరిగే తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుధాకర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్ పూర్ సబ్ స్టేషన్‌లో దౌల్తాబాద్, రాయపోల్ మండలాల సెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలలో కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పద్మనాభం, ఉపాధ్యక్షులుగా సత్తిరెడ్డి, రవీందర్, ప్రధాన కార్యదర్శిగా నజీర్, కోశాధికారిగా రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా గణేష్, అంజద్, సహాయ కార్యదర్శులుగా పృద్వి, సత్తయ్య, రాజు, కరుణాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రామగోని రవి కుమార్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ యాదగిరి యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యాదగిరి గౌడ్, నాయకులు శ్రీమాన్, నర్సింహులు పాల్గొన్నారు.





# పశు సంపదతోనే పాడి రైతు ఆర్థిక ప్రగతి

**ప్రజాభూమి ప్రతినిధి, జగదేవ్‌పూర్:**
పశు సంపదతోనే పాడి రైతు ఆర్థిక ప్రగతిని సాధిస్తాడని అది దూడల సంరక్షణ ద్వారానే సాధ్యమవుతుందని మండలం పశు వైద్య అధికారిని డాక్టర్ జెస్సి అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో గోపాల మిత్రులు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు, పశువులకు గర్భధారణ సూదులు, పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు పశువులకు సాధారణ చికిత్సలు దూడలకు నటల నివారణ మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ సిద్దయ్య, వీఏ స్వామి గోపాలమిత్ర, సూపర్‌వైజర్ భాస్కర్‌గౌడ్, గోపాలమిత్రాలు సర్వర్ ఖాన్, యాదగిరి, గౌరయ్య, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ టూర్

## బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టు

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:**
సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన నేపథ్యంలో గంగాధర మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.అక్రమ అరెస్టులో భాగంగా గంగాధర మండల సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాసామ్య బద్ధంగా ఎన్నుకోబడిన సర్పంచులు ప్రభుత్వ పనులు చేపట్టి ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించి అప్పులు తీసుకొచ్చి పనులను పూర్తి చేశారని, ఇప్పుడు ఆ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్లో ఉండడం వలన సర్పంచులు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని ముందుగా సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు .సర్పంచులు అనేది ప్రజాస్వామ్యబద్ధమైన పదవి అది ఏ పార్టీకి సంబంధం లేకుండా ఉండే పదవి అని సర్పంచులకు పార్టీలకు పనులకు అభివృద్ధికి అంటూ కట్టవద్దని ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజా ప్రతినిధి అని కావాల్సిన అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి తులం బంగారం రైతు భరోసా వడ్లకి బోనస్సు ఇంటింటికి మహాలక్ష్మి పథకమని ఎన్నో హామీలు మోసాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు.గత గడచిన పది సంవత్సరాల కాలంలో ఎక్కడ కూడా ప్రైవేట్ దళారులు ఏ ఒక్క వరి ధాన్యం సెంటర్ లో ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో దళారులు కాంగ్రెస్ నాయకులు ఒప్పందం తో దళారులతో ఒప్పందం చేసుకొని ప్రభుత్వం కొనుగోలు సెంటర్ లో దళారులు రాజ్యం మేలు తున్నారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఎప్పుడూ చూడని విధంగా నేరుగా వడ్ల కొనుగోలు కేంద్రాల్లోకి దళారులు వచ్చి వడ్లను కొనుగోలు చేస్తున్నారు ఇట్లాంటి దుర్భర పరిస్థితిని ఏర్పరిచిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతులు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వాళ్ళందరినీ కూడా ఏకం చేసి మా బాధ్యతగా ప్రజలకు అండగా నిలుస్తమని తెలిపారు . అలాగే ఒక రైతు లు కాదు ప్రతి మహిళా కు 2500 ఒక్కరికి కూడా ఇవ్వలేదు. స్కూటీ లు ఏవి.రైతు రుణమాఫీ ఏది ఇందిరమ్మ ఇల్లు 4000 పెన్షన్స్ రైతు బీమా అన్ని ఎగ పెట్టిన రేవంత్ రెడ్డీ. దొంగ హామీలు తప్ప ఇప్పటి వరకు ఏమి చేయలేదు తిట్లు తప్ప అభివృద్ధి పై ద్యాస లేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మద్దపల్లి గంగాధర్ మరియు మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ రావు, మాజీ సర్పంచులు మహిపాల్ రావు, మేఘరాజు లక్ష్మీరాజం, అలవాల తిరుపతి, ఆదిమల్లు సురేందర్, BRS పార్టీ యూత్ అధ్యక్షులు సుంకె అనిల్ తదితరులు పాల్గొన్నారు




# గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్



**ప్రజాభూమి ప్రతినిధి, చిన్న శంకరంపేట:**
గిరిజనుల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులపై కేసులు పెట్టి జైలుకు తరలించడం బాధాకరమని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గిరిజనుల బతుకులు బాగుపడతాయని నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే నేడు కేసులు పెట్టి జైలుకు పంపడం ఎంత వరకు సమంజసం అని చిన్న శంకరంపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రాజు అన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లగచర్ల బాధిత గిరిజనులను పరామర్శించేందుకు రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడంతో వెళ్లకుండా చిన్న శంకరంపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, శాలిపేట మాజీ సర్పంచ్ పోచయ్యలు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ లగచర్లలో గిరిజనుల భూమి లాక్కొని ఫార్మా కంపెనీ వేయకూడదని కోరిన గిరిజనులపై కేసులు పెట్టి జైలుకు పంపించడం ఎంతవరకు సమంజసం మని వారు ప్రశ్నించారు. వెంటనే విడుదల చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గిరిజనుల భూములు లాక్కొని వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా ఫార్మ కంపెనీ వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడంతో అడ్డు చెప్పిన గిరిజనులపై కేసులు పెట్టి వారిని జైలుకు పంపించడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్, సుధాకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మోహన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్

**ఉత్కంఠ భరిత మ్యాచ్‌లో చైనాపై విజయం**

రాజ్‌గిర్ (బిహార్): ప్రతిష్ఠాత్మకమైన ఆసియా మహిళల ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలిచింది. బుధవారం ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్‌లో ఆతిథ్య భారత జట్టు 10 గోల్ తేడాతో చైనాను ఓడించి ట్రోఫీని సొంతం చేసుకుంది. భారత్ ఈ ట్రోఫీని గెలుచు కోవడం వరుసగా రెండోసారి కావడం విశేషం. కిందటిసారి కూడా భారత్ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకుంది. ఈ ఏడాది కూడా టైటిల్ సాధించింది. చైనాతో తుది పోరు ఆసక్తికరంగా సాగింది. భారత్ మెరుగైన ఆటను కనబరిచినా గోల్స్ సాధించడంలో విఫలమైంది. భారత్ వరుస దాడులతో చైనాను ఉక్కిరిబిక్కిరి చేసింది. కానీ పటిష్టమైన డిఫెన్స్‌తో చైనా ఆతిథ్య జట్టు దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కాగా, మొదటి అర్ధ భాగంలో భారత్‌కు నాలుగు పెనాల్టీ కార్నర్‌లు లభించినా ఫలితం లేకుండా పోయింది. నాలుగింటిలో ఒక్కదాన్ని పెనాల్టీ కార్నర్‌ను కూడా భారత్ గోల్‌గా మలచడంలో విఫలమైంది. కానీ 31వ నిమిషంలో భారత్ శ్రమ ఫలించింది. స్టార్ క్రీడాకారిణి దీపిక పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచడంలో సఫలమైంది. దీంతో భారత్ 10 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తర్వాత కూడా భారత్‌కు గోల్స్ చేసే పలు అవకాశాలు లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయింది. చైనా గోల్ కీపర్ అసాధారణ ప్రతిభతో భారత్ ప్రయత్నాలు



సమర్థంగా తిప్పికొట్టింది. మరోవైపు చైనా కూడా స్కోరును సమం చేసేందుకు తీవ్రంగా శ్రమించింది. కానీ పటిష్టమైన భారత రక్షణశ్రేణిని ఛేదించి గోల్ సాధించలేక పోయింది. చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడుకోవడంలో సఫలమైన భారత్ ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది. చైనా చివరి వరకు గట్టిగా పోరాడినా రన్నరప్‌తో సరిపెట్టుకోక తప్పలేదు. ఈ టోర్నమెంట్‌లో భారత్ అజేయంగా నిలిచి ట్రోఫీని సాధించడం విశేషం. లీగ్ దశలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఆడిన అన్ని మ్యాచుల్లోనూ విజయం సాధించింది. అంతేగాక లీగ్ సమరంలో చైనాను మట్టికరిపించింది. తాజాగా ఫైనల్లోనూ మరోసారి చైనాను ఓడించి మూడోసారి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీని దక్కించుకుంది. ఇదే క్రమంలో దక్షిణ కొరియా పేరిట ఉన్న మూడో ట్రోఫీల రికార్డును సమం చేసింది. బిహార్‌లో రాజ్‌గిర్ వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్‌తో పాటు మలేసియా, చైనా, దక్షిణ కొరియా, జపాన్, థాయిలాండ్ జట్లు పాల్గొన్నాయి. భారత్ లీగ్ దశలో ఐదు మ్యాచుల్లో విజయం సాధించింది. రెండో సెమీఫైనల్లో జపాన్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.



## ఐసీసీ ర్యాంకింగ్స్.. ఏకంగా 69 స్థానాలు ఎగబాకి సూర్యకుమార్‌ను వెనక్కినెట్టిన తిలక్ వర్మ

టీమ్‌ఇండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్10లోకి దూసుకొచ్చాడు. ఏకంగా 69 స్థానాలు ఎగబాకి సూర్యకుమార్ యాదవ్‌ను వెనక్కి నెట్టి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. ట్రావిస్ హెడ్, ఫిల్ సాల్ట్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. తిలక్ వర్మ తన టీ20 కెరీర్‌లో టాప్10లో నిలవడం ఇదే మొదటిసారి. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో ఈ హైదరాబాదీ కుర్రాడు అదరగొట్టాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో శతకాలు బాది ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. సఫారీలతో నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో తిలక్ 198 స్ట్రైక్‌రేట్‌తో 280 పరుగులు చేశాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కలిపి 20 సిక్సర్లు బాదాడు.

**సంజు 17 స్థానాలు జంప్**

ఇదే సిరీస్‌లో రెండు శతకాలు బాదిన సంజు శాంసన్17 స్థానాలు ఎగబాకి 22వ స్థానంలో నిలిచాడు. అతను తన ఐదు ఇన్నింగ్స్‌ల్లో మూడు శతకాలు ఉండటం విశేషం. యశస్వి జైస్వాల్ ఎనిమిదో స్థానంలో, రుతురాజ్ గైక్వాడ్ 15వ స్థానంలో ఉన్నారు. ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్య రెండు స్థానాలు మెరుగై తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. అక్షర్ పటేల్ 13వ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత్‌పై మూడో టీ20లో 17 బంతుల్లోనే 54 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా పేస్ ఆల్‌రౌండర్ 65 స్థానాలు జంప్ చేసి 14వ స్థానాన్ని దక్కించుకున్నాడు.

**10 స్థానాలు ఎగబాకిన అక్షర్ పటేల్**

టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ 10 స్థానాలు ఎగబాకి 13వ స్థానంలో నిలిచాడు. అర్ష్‌దీప్ సింగ్ మూడు స్థానాలు మెరుగై టాప్10లోకి వెళ్లాడు. అతను ప్రస్తుతం 9వ స్థానంలో ఉన్నాడు. రవి బిష్ణోయ్ ఒక స్థానం దిగజారి ఎనిమిదో స్థానంలో ఉన్నాడు.

## తొలి టెస్టులో గిల్ ఆడటంపై మా నిర్ణయం చెప్పేదప్పుడే: భారత కోచ్



ఆస్ట్రేలియాతో (AUS vs IND) తొలి టెస్టులో భారత కూర్పుపై స్పష్టత రావడం లేదు. పెర్త్ మ్యాచ్‌లో వన్‌డౌన్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ఆడతాడా? లేదా? అనేది ఇంకా సందిగ్ధతలోనే కొనసాగుతోంది. వార్మప్ మ్యాచ్ సమయంలో వేలికి గాయమైంది. తర్వాత నెట్స్‌లోనూ ప్రాక్టీస్ చేయలేదనే వార్తలు వచ్చాయి. స్కానింగ్‌లోనూ చీలికలు వచ్చినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, తాజాగా భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ స్పందిస్తూ గిల్ గాయంపై అప్‌డేట్ ఇచ్చాడు. అతడిని నిశితంగా గమనిస్తున్నామని.. పరిస్థితి మెరుగవుతూనే ఉందని వెల్లడించాడు. అయితే, గిల్‌ను తొలి టెస్టు బరిలోకి దింపడంపై మాత్రం స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. ''శుభ్‌మన్ గిల్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. బీసీసీఐ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోంది. అతడిని ఆడించడంపై ఇప్పుడే ఏమీ చెప్పలేం. తొలి టెస్టు ఉదయమే గిల్ ఆడటంపై నిర్ణయం తీసుకుంటాం. మ్యాచ్ ప్రాక్టీస్‌లో గిల్ ఎలాంటి ఇబ్బంది లేకుండానే ఆడాడు. అతడి విషయంలో సానుకూలంగానే ఉన్నాం. ఇక షమీపై మా దృష్టి ఉంది. దాదాపు ఏడాది నుంచి అంతర్జాతీయ మ్యాచుల్లో ఆడలేదు. అతడు పునరాగమనం చేస్తే గొప్ప విజయమే అవుతుంది. మా మద్దతు ఎప్పుడూ షమీకి ఉంటుంది. అతడు ప్రపంచ స్థాయి బౌలర్. దేశవాళీ క్రికెట్‌లో తన సత్తా ఏంటో మరోసారి చూపించాడు'' అని మోర్నీ వెల్లడించాడు. శుక్రవారం నుంచి పెర్త్‌వేదికగా ఆస్ట్రేలియా భారత్ జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది.

# సచిన్ దుర్భేద్య రికార్డుకు 15 ఏళ్లు..!

అంతర్జాతీయ క్రికెట్‌లో పదివేల పరుగులంటేనే.. అతడి పేరు గొప్ప బ్యాటర్ల జాబితాలో చేరిపోతుంది. అలాంటిది ఏకంగా 30,000 పరుగులు చేయడమంటే ఎంతటివారికైనా కలగానే మిగిలిపోతుంది. భారత క్రికెట్ లెజెండ్ సచిన్ తెందూల్కర్ (Sachin Tendulkar) ఈ అరుదైన ఘనతను 15 ఏళ్ల క్రితం ఇదే రోజున సాధించాడు. 2009లో శ్రీలంక జట్టుతో అహ్మదాబాద్‌లో జరిగిన తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో చనక వెలెగెదర వేసిన బంతిని సచిన్ డీప్ స్క్వేర్ లెగ్‌లోకి తరలించి సింగిల్ చేశాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లు కలిపి 30,000 పరుగుల మైలురాయిని దాటిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఆ ఇన్నింగ్స్‌లో అప్పటి 35 పరుగులు పూర్తి చేసిన మాస్టర్ బ్లాస్టర్ తర్వాత శతకం సాధించాడు. ఇది అతడి కెరీర్‌లో 43వది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. వాస్తవానికి ఈ మ్యాచ్ తొలుత శ్రీలంక వైపు మొగ్గింది. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో గంభీర్, సచిన్ రాణించడంతో ఓటమి తప్పించుకొంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా మొతేరా మైదానంలో పరుగుల వరదల పారింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 426 పరుగులు చేయగా.. శ్రీలంక ఏకంగా 760 సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా నాలుగు వికెట్ల నష్టానికి 412 చేయడంతో ఫలితం తేలకుండానే ముగిసింది. ారత్ తరఫున ద్రవిడ్(177), ధోనీ(110), సచిన్(100*), గంభీర్ (114), శ్రీలంక వైపు ప్రసన్న జయవర్ధనే(154*), తిలక్ దిల్షాన్ (112) శతకాలతో అదరగొట్టారు. మహేల జయవర్ధనే ఏకంగా 275 పరుగులు సాధించాడు. సచిన్ సాధించిన ఈ పరుగుల్లో అత్యధికంగా వన్డేలు, టెస్టుల నుంచి వచ్చినవే ఉన్నాయి. టీ20ల నుంచి కేవలం 10 పరుగులు మాత్రమే ఉన్నాయి. ఇక వన్డేల నుంచి 17,178, టెస్టుల నుంచి 12,777 పరుగులు సాధించాడు. సచిన్ 16 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. సుదీర్ఘకాలం పాటు నిలకడగా



నాణ్యమైన క్రికెట్ ఆడటం వల్లే ఈ రికార్డు సాధ్యమైంది. అతడు 2013లో ఆటకు వీడ్కోలు పలికే నాటికి మొత్తం 34,357 పరుగులు సాధించాడు. 100 అంతర్జాతీయ శతకాలు కూడా అతడి ఖాతాలోకి చేరాయి. ఇప్పటివరకు ఇన్ని పరుగులు, శతకాలు చేసిన ఏకైక బ్యాటర్ అతడే. కుమార సంగక్కర (28,016) పాంటింగ్ (27,483), కోహ్లీ (27,134) మాత్రమే దీనికి దగ్గరగా వచ్చారు. వీరిలో తొలి ఇద్దరూ రిటైర్ అయ్యారు. ఇప్పట్లో కోహ్లీకి మాత్రమే సచిన్ రికార్డు బద్ధలు కొట్టే అవకాశం ఉంది.

## సోషల్‌మీడియాలో విరాట్ కోహ్లీ పోస్ట్.. అభిమానుల ఆందోళన



ఆస్ట్రేలియాతో బోర్డర్‌గావస్కర్ ట్రోఫీకి సన్నద్ధమవుతున్న టీమ్‌ఇండియా మాజీ సారథి విరాట్ కోహ్లీ.. తన అభిమానులను 'మినీ హార్ట్ ఎటాక్'కు గురిచేశాడు. బుధవారం తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్'లో ఓ సుదీర్ఘ పోస్ట్ చేశాడు. అది తన దుస్తుల బ్రాండ్ గురించే అయినప్పటికీ.. అందులో కోహ్లీ రాసిన పదాలు గందరగోళానికి గురిచేశాయి. దీంతో అభిమానులు ఆందోళన వ్యక్తంచేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే..తన మెన్స్ బ్రాండ్ 'రాన్ పదేళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకొని కోహ్లీ నేడు ఓ పోస్ట్ పెట్టాడు. ''వెనక్కి తిరిగి చూసుకుంటే.. మేం ఎప్పుడూ కాస్త భిన్నంగానే ఉంటాం. మేం ఒక అభిరుచికి మాత్రమే పరిమితం కాలేదు. ఆరంభంలోనే మేమేంటో అందరికీ తెలిసినా.. రెండుసార్లు మిస్‌ఫిట్ అయ్యాం. మా ప్రయాణంలో కాలానికి అనుగుణంగా ఎంతగానో మారాం. కానీ మా ప్రత్యేకత మాత్రం అలాగే ఉంది. కొంతమంది మమ్మల్ని క్రేజీ అనుకున్నారు. కొంతమందికి అసలు మేం అర్థమే కాలేదు. కానీ మేం అవేమీ పట్టించుకోలేదు. మేమేంటో నిరుపించుకునే ప్రయత్నంలో బిజీగా ఉన్నాం. ఈ పదేళ్లలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాము. మహమ్మారి కూడా మమ్మల్ని వణికించలేదు. ఇతరులకంటే భిన్నంగా ఉండటమే మమ్మల్ని ప్రత్యేకంగా మార్చింది. అదే మా బలం. అదే మా 'రాన్'. మరో పదేళ్లు ఇలాగే కొనసాగుతాం. రాన్: ఓ సరైన వ్యక్తి కోసం'' అని కోహ్లీ రాసుకొచ్చాడు.

## భారత్ నుంచి ఆస్ట్రేలియా టీమ్‌లోకి ఎవరిని తీసుకుంటావ్? కమిన్స్ షాకింగ్ ఆన్సర్

ప్రతిష్ఠాత్మక బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి మరో రెండు రోజులే మిగిలి ఉంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్టుతో సిరీస్ ప్రారంభం కానుంది. దీంతో ఇరు జట్లు నెట్స్‌లో చెమటోడ్చుతున్నాయి. ఈ సిరీస్‌లో ఆడనున్న ఆస్ట్రేలియా క్రికెటర్లు పాట్ కమిన్స్, నాథన్ లైయన్, మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఒకవేళ ఆస్ట్రేలియా జట్టును ఎంపిక చేసే అవకాశం వస్తే భారత్ నుంచి ఎవరిని ఎంచుకుంటావు? అని కమిన్స్‌ను ప్రశ్నించారు. దానికి అతడు ఆశ్చర్యకరంగా 'ఎవరూ లేరు' అంటూ బదులిచ్చాడు. మిగతా ఆటగాళ్ల విషయానికి వస్తే లైయన్.. విరాట్ కోహ్లీని, మిచెల్ మార్ష్.. రిషభ్ పంత్‌ను ఎంచుకున్నారు. ట్రావిస్ హెడ్.. రోహిత్ శర్మను, స్కాట్ బోలాండ్.. జస్‌ప్రీత్ బుమ్రాలను తీసుకుంటామని చెప్పారు. ''నేను రోహిత్ శర్మను టాప్ ఆర్డర్‌లో ఆడిస్తాను. అతను చాలా దూకుడుగా బ్యాటింగ్ చేస్తున్నాడు. రోహిత్ దూకుడుగా బ్యాటింగ్ చేయడాన్ని ఇష్టపడతాను. అందరూ విరాట్ కోహ్లీని ఎంచుకుంటానని అనుకోవచ్చు. కానీ, నేను మాత్రం విభిన్నంగా రోహిత్ ఎంచుకుంటాను'' అని హెడ్ పేర్కొన్నాడు. ''టాప్ ఆర్డర్‌లో స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్‌లకుతోడు విరాట్ కోహ్లీ ఉంటే బ్యాటింగ్ లైనప్ బలంగా ఉంటుంది. అడిలైడ్ ఓవల్‌లో 2014లో జరిగిన టెస్టులో కోహ్లీ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీ చేశాడు. నా బౌలింగ్‌లో అతను సునాయసంగా పరుగులు రాబట్టాడు'' అని నాథన్ లైయన్ చెప్పాడు.



# పరాజయం ముగింపు

మలగా: స్పెయిన్ దిగ్గజం రఫెల్ టెన్నిస్ కెరీర్ ముగిసింది. డేవిస్ కప్ క్వార్టర్ ఫైనల్లో నెదర్లాండ్స్ చేతిలో స్పెయిన్ పరాజయం చవిచూడడంతో నాదల్ అంతర్జాతీయ కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పడింది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో స్పెయిన్ విజయం సాధించి ఉంటే నాదల్ మరి కొంత కాలం పాటు టెన్నిస్‌లో కొనసాగే వాడు. కానీ స్పెయిన్ క్వార్టర్ ఫైనల్లోనే ఓడడంతో నాదల్ తన కెరీర్‌లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడేశాడు. నెదర్లాండ్స్ ఆటగాడు బోటిక్ వాన్ డి జాండ్‌స్కల్‌స్‌తో నాదల్ చివరి మ్యాచ్‌లో ఆడాడు. ఈ మ్యాచ్‌లో నాదల్ 46, 46 తేడాతో పరాజయం చవిచూశాడు. కాగా, రెండో సింగిల్స్ స్పెయిన్ యువ సంచలనం కార్లొస్ అల్కరాజ్ విజయం సాధించాడు. కానీ ఫలితాన్ని తేల్చే డబుల్స్ మ్యాచ్‌లో స్పెయిన్ జంట ఓటమి పాలైంది. దీంతో స్పెయిన్ క్వార్టర్ ఫైనల్లోనే ఇంటిదారి పట్టక తప్పలేదు. కాగా, నాదల్‌కు వీడ్కోలు పలికేందుకు దాదాపు పది వేల మంది మలగా స్పోర్ట్ అరెనాను తరలివచ్చారు. నాదల్ రిటైర్మెంట్‌కు గుర్తింపుగా స్పెయిన్ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా నాదల్ భావోద్వేగానికి గరై కన్నీళ్ల పర్యంతమయ్యాడు. కాగా, డేవిస్ కప్ తర్వాత అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతానని నాదల్ ఇంతకుముందే ప్రకటించాడు. ఇక డేవిస్ కప్‌లో స్పెయిన్ ఓటమి పాలవ్వడంతో నాదల్ కెరీర్ కూడా ముగిసింది. నాదల్ తన కెరీర్‌లో ఎన్నో చిరస్మరణీయ విజయాలు సాధించాడు. 22 గ్రాండ్‌స్లామ్ టైటిల్‌స్‌తో రెండో స్థానంలో నిలిచాడు. సెర్బియా యోధుడు నొవాక్ జకోవిచ్ (24) ఒక్కడే నాదల్ కంటే ఎక్కువ గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించాడు. నాదల్ రిటైర్మెంట్‌పై



అతని చిరకాల ప్రత్యర్థి, స్విట్జర్లాండ్ దిగ్గజం రోజర్ ఫెదరర్ కన్నీళ్లు పెట్టుకున్నాడు. నాదల్‌తో ఆడిన ప్రతి మ్యాచ్ తన కెరీర్‌లో తీపి జ్ఞాపకంగా మిగిలిపోతుందన్నాడు. నాదల్‌లాంటి మిత్రుడు లభించడాన్ని అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తున్నానని ఫెదరర్ పేర్కొన్నాడు. ఆటకు వీడ్కోలు పలికినా టెన్నిస్‌పై నాదల్ ముద్ర ఎప్పటికీ చెరగని ముద్రగానే మిగిలిపోతుందన్నాడు. అతనిలాంటి పోరాట యోధుడు మళ్లీ లభించడం చాలా కష్టమని ఫెదరర్ వ్యాఖ్యానించాడు.



# ఏ పొట్టను.. ఎలా తగ్గించుకోవాలి?

ఒత్తిడితో సతమతమైనా, శరీరంలో హార్మోన్ల అసమతుల్యత తలెత్తినా, డెలివరీ తర్వాత.. ఇలా వివిధ సందర్భాలలో పొట్ట పెరిగిపోవడం మనకు తెలిసిందే! పొట్ట చుట్టూ ఉండే అవయవాల్లో కొవ్వులు పేరుకుపోవడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు. నిజానికి ఇలా పెరిగిపోయిన పొట్టంటే ఎవరికీ నచ్చదు.. వెంటనే దీన్ని తగ్గించుకొని తిరిగి నాజూకైన నడుమును సొంతం చేసుకోవాలని ఆరాటపడుతుంటారు. అయితే ఒకరకంగా ఈ ఆలోచన మంచిదే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే పొట్ట చుట్టూ పేరుకుపోయిన చెడు కొవ్వు ఎప్పటికైనా ఆరోగ్యానికి హానికరమే అంటున్నారు నిపుణులు. అందుకే దీన్ని ఎంత త్వరగా తగ్గించుకుంటే అంత మంచిదంటున్నారు. అంతేకాదు.. ఏ పొట్టను ఎలా తగ్గించుకోవాలో వివరిస్తూ కొన్ని చిట్కాలు సైతం సూచిస్తున్నారు.



### ప్రసవానంతర పొట్టా?!

డెలివరీ అయ్యాక కూడా పొట్ట ఎత్తుగా కనిపించడం సహజమే! అయినా దీన్ని అంగీకరించడానికి చాలామంది మహిళలు ఇష్టపడరు. ఈ క్రమంలో వెనువెంటనే పొట్ట తగ్గించుకొని తిరిగి నాజూగ్గా మారాలని ఆరాటపడుతుంటారు. ఒత్తిడికీ గురవుతుంటారు. దీనివల్ల ఆరోగ్యానికి నష్టం తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే ఒత్తిడికి లోనవకుండా, చక్కటి జీవనశైలిని పాటిస్తే కొన్ని రోజుల్లోనే మార్పు గమనించచ్చంటున్నారు నిపుణులు.

ఈ క్రమంలో ప్రసవం అయ్యాక ఆరు నుంచి ఎనిమిది వారాల తర్వాత గైనకాలజిస్ట్ సలహా మేరకు చిన్న చిన్న వ్యాయామాలు మొదలుపెట్టచ్చు. ఈ క్రమంలో నడక, పాపాయిని ఎత్తుకొని కాసేపు అటూ ఇటూ నడవడం, యోగా, ధ్యానం.. ఇలా కుట్లపై ఒత్తిడి పడని వ్యాయామాల్ని సాధన చేయచ్చు. అలాగే కీగల్ వ్యాయామాలు కూడా వదులైన చర్మం బిగుతుగా మారడానికి దోహదం చేస్తాయి. ఇక ఆహారం విషయానికొస్తే.. నట్స్, డ్రైఫ్రూట్స్, ఆలివ్ నూనె, అవకాడో.. వంటి మంచి కొవ్వుల్ని తీసుకోవాలి. నిపుణుల సలహా మేరకు పోస్ట్ పార్టమ్ స్లిమ్మింగ్ బెల్ట్, చీర చుట్టుకోవడం.. వంటివి ప్రయత్నించచ్చు.

### కూర్చొని తింటే లావైపోరూ!

కొంతమందికి శరీర పైభాగం స్లిమ్‌గా ఉంటుంది.. అదే పొట్ట దగ్గరికొచ్చేసరికి కాస్త లావుగా కనిపిస్తుంది..

ఇందుకు రెండు కారణాలుండచ్చంటున్నారు నిపుణులు. మొదటిది ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం, శారీరక శ్రమ లేకపోవడం, జంక్‌ఫుడ్‌ప్రాసెస్డ్ ఫుడ్‌కు అలవాటు పడడం.. వంటి వాటి వల్ల పొట్ట చుట్టూ కొవ్వులు పేరుకుపోతాయి. ఇక రెండోది జీర్ణ సంబంధిత సమస్యలు, గ్యాస్ట్రిక్ సమస్యల వల్ల ఎప్పుడు చూసినా పొట్ట ఉబ్బరంగా కనిపిస్తుంటుంది. మరి, ఇలాంటి పొట్టను తగ్గించుకోవాలంటే.. పీచు అధికంగా ఉండే బీన్స్, బ్రకలీ, బెర్రీ పండ్లు, అవకాడో, యాపిల్, తృణధాన్యాలు, డ్రైఫ్రూట్స్.. వంటివి ఎక్కువగా తీసుకోవాలి. ఇందులోని ఫైబర్.. తీసుకున్న ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. ఇక నీళ్లు ఎక్కువగా తాగడం, నీటి శాతం అధికంగా ఉండే పండ్లు, కాయగూరలు తీసుకున్నా ఫలితం ఉంటుంది. వీటితో పాటు పొట్టపై ఒత్తిడి పడే కోర్ వ్యాయామాలు, బరువులెత్తడం, మెట్లెక్కడం.. వంటివి సాధన చేయచ్చు. తద్వారా పొట్ట చుట్టూ పేరుకున్న కొవ్వు కరగడంతో పాటు అక్కడి కండరాలు కూడా దృఢమవుతాయి.

### ఒత్తిడి వల్ల..

మన ఆహారపుటలవాట్లు, జీవనశైలి మార్పులు శరీరంలో హార్మోన్లపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. అలాగే మనసులో కలిగే ఆందోళనలు ఒత్తిడి వల్ల.. ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయులు కూడా పెరిగిపోతాయి. పొట్ట ఎత్తుగా కనిపించడానికి ఇది కూడా కారణమే అంటున్నారు నిపుణులు. మరి, ఈ సమస్య నుంచి విముక్తి పొందాలంటే ఒత్తిడి తగ్గించుకోవడంతో పాటు జీవనశైలి మార్పులు అవసరం అంటున్నారు.

ఇందుకోసం.. యోగా, ధ్యానం.. వంటివి సహకరిస్తాయి. ఇవి సాధన చేయడం వల్ల రాత్రుళ్లు నిద్ర కూడా చక్కగా పడుతుంది.. ఫలితంగా శరీరం పునరుత్తేజితం అవుతుంది. అలాగే అనారోగ్యకరమైన కొవ్వులు నిండి ఉండే జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, నూనె సంబంధిత పదార్థాలను దూరం పెట్టి.. ఆరోగ్యకరమైన కొవ్వులు నిండి ఉన్న చేపలు, నట్స్, డ్రైఫ్రూట్స్.. వంటివి తీసుకోవాలి. ఇక వీటితో పాటు బరువు ఎక్కువగా ఉన్న వారు, స్థూలకాయుల్లో కూడా పొట్ట లావుగానే ఉంటుంది. కాబట్టి పొట్ట పెరిగిపోవడానికి కారణమేదైనా సరే.. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు పాటించడం, తీసుకునే ఆహారంలో చక్కెర తగ్గించడం, వ్యాయామాలు చేయడం.. వంటివి రోజువారీ అలవాట్లుగా మార్చుకుంటే సమస్య నుంచి త్వరగా విముక్తి పొందచ్చు.. ఆరోగ్యంగానూ ఉండచ్చు..!





## వెంకటేశ్ ‘సంక్రాంతికి వస్తున్నాం’..
# విడుదల తేదీ ఖరారు

టైటిల్‌కు తగ్గట్టే ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి బాక్సాఫీసు ముందుకు రానున్న సంగతి తెలిసిందే. విడుదల తేదీని చిత్ర బృందం బుధవారం ప్రకటించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించింది. 2025 జనవరి 14న సినిమాని విడుదల చేయనున్నట్టు తెలిసింది. వెంకటేశ్ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఐశ్వర్యా రాజేశ్, మీనాక్షీ చౌదరి హీరోయిన్లు. వినూత్నమైన ముక్కోణపు క్రైమ్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. చిత్రీకరణ ముగింపు దశలో ఉంది.

## అల్లు అర్జున్ - స్నేహారెడ్డి సీక్రెట్ వాట్సాప్ గ్రూప్..
# ఏం చర్చించుకుంటారంటే..?



బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న ‘అన్‌స్టాపబుల్’ కార్యక్రమంలో అల్లు అర్జున్ పాల్గొన్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన తొలి ఎపిసోడ్ ఇప్పటికే ప్రసారమైంది. మరో రెండు రోజుల్లో రెండో ఎపిసోడ్ స్ట్రీమింగ్‌కు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇందులో అల్లు అర్జున్ మాట్లాడిన పలు విషయాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ముఖ్యంగా ఆయన తన సీక్రెట్ వాట్సాప్ గ్రూప్ గురించి చర్చించినట్లు తెలుస్తోంది. తనకొక సీక్రెట్ వాట్సాప్ గ్రూప్ ఉందని.. అందులో కేవలం తను, తన సతీమణి మాత్రమే సభ్యులమని ఆయన చెప్పినట్లు సమాచారం. గొడవలు, దాని తర్వాత జరిగే చర్చలు ఇందులో ఉంటాయని.. ఇతరుల గురించిన రహస్యాలు కూడా ఈ గ్రూప్‌లో మాట్లాడుకుంటామని ఆయన తెలిపినట్లు తెలుస్తోంది.



## షారుక్ ఖాన్ తనయుడి ఎంట్రీపై
# కంగనా రనౌత్ ప్రశంసలు

బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్‌తనయుడు ఆర్యన్ ఖాన్ రైటర్, దర్శకుడిగా ఎంట్రీ ఇస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై నటి కంగనా రనౌత్ స్పందించారు. ఆర్యన్ ఖాన్ నిర్ణయాన్ని మెచ్చుకున్నారు. మిగిలిన స్టార్ కిడ్స్‌లా నటనలోకి అడుగుపెట్టకుండా.. కెమెరా వెనక నిలబడి మెగాఫోన్ పట్టుకోవడం ప్రశంసించాల్సిన విషయం అన్నారు. ‘‘సినిమా కుటుంబాలకు చెందిన పిల్లలు మేకప్ వేసుకోవడం, బరువు తగ్గడం, తమని తాము గాజుబొమ్మల్లా భావించడం.. నటీనటులుగా మారడం సాధారణంగా చూస్తుంటాం. దానిని మించి వెళ్లాలనుకోవడం నిజంగా గొప్ప విషయం. భారతీయ చిత్ర పరిశ్రమ స్థాయిని పెంచడం కోసం సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఇప్పుడెంతో ఉంది. స్టార్ కుటుంబాలకు చెందినవారు సులభమైన మార్గాన్ని ఎంచుకొని నటనలోకి వస్తుంటారు. అలాకాకుండా, కెమెరా వెనక నిలబడటానికి మనకెంతో మంది కావాలి. తక్కువమంది మాత్రమే ఆసక్తి కనబరిచే మార్గాన్ని ఆర్యన్ ఎంచుకున్నారు. రైటర్, దర్శకుడిగా అతడి తొలి ప్రాజెక్ట్ కోసం ఎదురుచూస్తున్నా’’ అని పేర్కొన్నారు.

## చెప్పకుండా ఆ దర్శకుడు క్లైమాక్స్ మార్చేశాడు: ‘బద్రి’ నటి

‘బద్రి’తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ నటి అమీషా పటేల్. ఇటీవల ఆమె ‘గదర్ 2’తో విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఆ చిత్ర దర్శకుడు అనిల్ శర్మను ఉద్దేశించి తాజాగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు మాట మాత్రం చెప్పకుండా ఆయన సినిమా క్లైమాక్స్ మార్చేశారని చెప్పారు. ‘‘2001లో విడుదలైన ‘గదర్’ భారీ విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా వచ్చిన ‘గదర్ 2’పై ప్రేక్షకులకు ఎన్నో అంచనాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే దర్శకుడు అనిల్ శర్మ క్లైమాక్స్‌ను అద్భుతంగా ప్లాన్ చేశారు. మొదట ప్రతినాయకుడి పాత్రను సకీనానే (అమీషా పటేల్ పాత్ర పేరు) చంపాలని ఆయన తెలిపారు. అది నాకెంతో నచ్చింది. నిర్మాత కూడా దానికి అంగీకరించారు. కాని, షూట్‌కు వచ్చేసరికి అనిల్ సీన్ మార్చేశారు. ప్రతినాయకుడి పాత్రను చరణ్‌జీత్ (అనిల్ శర్మ తనయుడు ఉత్కర్ష్ శర్మ పాత్ర పేరు) చంపేలా సీన్స్ క్రియేట్ చేశారు. షూట్ జరిగేవరకూ ఆ విషయం నాక్కూడా తెలియదు. అయినప్పటికీ ఆయన అంటే నాకెంతో గౌరవం. ఆయన చేసిన పనికి ఇప్పుడు బాధపడుతుంటారు. ఏది ఏమైనా మా సినిమా బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకున్నందుకు ఆనందంగా ఉంది’’ అని అమీషా పటేల్ తెలిపారు.

